క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు పంపిణీ



బ్యాగులు, వాటర్ బ్యాటిళ్లు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థి బాషా

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, బెంగళూరుకు చెందిన న్యూ క్లీవ ఏడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ ఎస్‌కె బాషా గురువారం బ్యాగులు, వాటర్ బాటిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాస్‌రావు, వల్లంశెట్ల లచ్చయ్య, ఉపాధ్యాయులు రాఘవారెడ్డి, గోపయ్య, శ్యామ్‌సుందర్‌రావు, యాదయ్య, అనిల్‌కుమార్, సైదులు, నాగమణి, ప్రవీణ్‌కుమార్, రమేష్, రాంబాబు, అజయ్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం



బీరువా అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1983– 84 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం బీరువా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చత్రు నాయక్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రవీందర్‌రెడ్డి, సాయిలు, పూర్వ విద్యార్థులు ఓరుగంటి శ్రీనివాస్, బండ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే ప్రయత్నంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

మోతె : మండలంలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన అక్కినపల్లి సోమాచారి ఒకే ప్రయత్నంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. టీజీ పీఎస్‌సీ రెండు రోజుల క్రితం విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు. జియాలజీ సబ్జెక్ట్‌లో రాష్ట్ర స్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించాడు. మార్చి 2024 లో విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 27వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా గురుకుల టీజీటీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించాడు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సోమాచారిని కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

మేళ్లచెరువు : మండల కేంద్రం శివారులోని హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం రాత్రి బైక్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండలంలోని హేమ్లాతండాకు చెందిన భూక్యా బాలు మేళ్లచెరువు మండల కేంద్రానికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డు వద్దకు రాగానే కోదాడ వైపు నుంచి వేగంగా వస్తున్న లారీ వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న బాలు కింద పడిపోగా లారీ అతని కాలు మీద నుంచి వెళ్లడంతో నుజ్జయింది. తలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

హుజూర్‌నగర్ : మహిళా అదృశ్యంపై గురువారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన తోట వెంకటేశ్వర్లు తన భార్య అరుణ, ఇద్దరు కుమారులను ఇంటి వద్ద ఉంచి రెండు రోజులు వ్యాపారం నిమిత్తం నల్లగొండకు వెళ్లాడు. ఈనెల 2వ తేదీన ఇంటికి తిరిగి రాగా ఇంట్లో తన భార్య అరుణ లేదు. దీంతో బంధువుల ఇళ్లు, తెలిసిన వారి ఇళ్లలో వెతికాడు. అయినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

మేళ్లచెరువు : మండల కేంద్రంలో అక్రమంగా నిల్వఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వఉంచిన సుమారు 50క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నిల్వ చేసిన శాగంరెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.పరమేష్ తెలిపారు.

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నెలో ఈనెల 12వ తేదీన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, ట్రైనర్, లాయర్ కాల్వ శ్రీనివాస్‌రావు, జాయింట్ సెక్రటరీ సుంకరి ప్రదీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్‌లతో పాటు జూనియర్, సీనియర్ న్యాయవాదులు హాజరవుతున్నారని తెలిపారు.

● ఆయిల్‌బాల్స్‌తో దోమల నివారణ

మఠంపల్లి : మండలంలో కురుస్తున్న వర్షాలకు గ్రామాలు, తండాల్లోని వీధుల్లో నీరు నిలిచి దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో దోమల నివారణకు పంచాయతీ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. ఆయిల్ బాల్స్‌ను వారే స్వయంగా తయారు చేసి నీరు నిలిచిన గుంతల్లో వేస్తున్నారు. తద్వారా చమురు పొర నీటి ఉపరితలంపై వ్యాప్తించి దోమల లార్వాకు ఆక్సిజన్ లభించక నాశనం అవుతాయని పంచాయతీ, వైద్య సిబ్బంది చెబుతున్నారు. అయితే కాలిన ఇంజన్ ఆయిల్, కట్టె చెక్కిన పొట్టును సేకరించి పొట్టును గోనె సంచితో చిన్నచిన్న మూటలుగా, బంతుల మాదిరిగా తయారు చేసి కాలిన ఇంజన్ ఆయిల్‌లో ముంచి కొద్ది సేపు ఉంచి ఆయిల్ బాల్స్‌ను తయారు చేస్తున్నారు. వాటిని నిలిచిన నీటి గుంతలలో వేసి దోమలను నివారించవచ్చని సిబ్బంది చెబుతున్నారు. పైగా ఆయిల్ బాల్స్ తయారీకి ఎలాంటి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని అంటున్నారు.



అవిరేణికుంటతండాలో నీటిగుంతలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



లాలితండాలో వీధుల్లో నిలిచిన నీటిలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది



దొనబండతండాలో ఆయిల్ బాల్స్ తయారు చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

అధ్వానంగా రేషన్ బియ్యం

● దొడ్డుగా, ఎరుపు రంగులో ఉన్నాయని ఆరోపిస్తున్న లబ్ధిదారులు



కొండాపురం రేషన్ షాపులో ఎరుపు రంగులో ఉన్న పీడీఎస్ బియ్యం

చిలుకూరు: కోదాడ సివిల్ సప్లై గోదాము నుంచి చిలుకూరు మండలంలోని రేషన్ షాపులకు ఈ నెల వచ్చిన పీడీఎస్ బియ్యం అధ్వానంగా ఉన్నాయి. రేషన్ బియ్యం దొడ్డుగా ఎరుపు రంగులో ఉండడంతో పాటు అందులో పురుగులు ఉన్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై గురువారం చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులు డీలరుతో గొడవ పడినట్లు తెలిసింది. రేషన్ డీలర్లు కూడా తమకు ఏమీ తెలియదని, ప్రభుత్వం నుంచి వచ్చిన బియ్యాన్నే సరఫరా చేస్తున్నామని అంటున్నారు. కొందరు లబ్ధిదారులు బియ్యాన్ని చూసి తీసుకోకుండానే వెనుదిరిగి వెళ్తున్నారని, మరికొందరు గత్యంతరం లేక అవే బియ్యాన్ని తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం మంచి బియ్యమైనా ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ నెల ప్రభుత్వ వసతి గృహాలకు కూడా ఈ బియ్యమే వచ్చినట్లుగా తెలిసింది. రేషన్ షాపులకు ఎలాంటి బియ్యం వస్తున్నాయో అని తనిఖీలు చేసే పరిస్థితుల్లో సివిల్ సప్లై అధికారులు లేరనే విమర్శలు వినబడుతున్నాయి. రేషన్ బియ్యం గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్తామని పలువురు లబ్ధిదారులు అంటున్నారు. సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు విచారణ చేసి పురుగులు, ఎరుపు రంగులో ఉన్న బియ్యాన్ని తిరిగి గోదాములకు తరలించి మంచి బియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయురాలు రాలే.. పాఠశాల తీయలే..



సీతరాంతండా ప్రాథమిక పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

చిలుకూరు: మండలంలోని సీతరాంతండా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయురాలు సెలవు పెట్టడంతో గురువారం పాఠశాల తాళం తీయలేదు. గతంలో ఆ పాఠశాలలో విద్యార్థుల్లేక కొన్నేళ్లు మూతపడింది. దీంతో అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి ఉన్నా.. ఆ పాఠశాలను మూసివేయొద్దని ప్రభుత్వ నుంచి ఆదేశాలు వచ్చాయి. బడిబాట కార్యక్రమంలో భాగంగా సీతరాంతండా ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం ముగ్గురు విద్యార్థులు చేరారు. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయురాలిని ఈసారి డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించలేదు. గురువారం ఆ ఉపాధ్యాయురాలు వ్యక్తిగత సెలవు పెట్టడంతో కనీసం పాఠశాలను కూడా తెరవలేదు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అత్యతసర పరిస్థితుల్లో ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ పాఠశాల పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వేరే ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించాల్సి ఉంటుంది. లేదా ఆ కాంప్లెక్స్ పరిధిలోని సీఆర్‌పీ పాఠశాల బాధ్యతలు తీసుకోవాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా సీతరాంతండా ప్రాథమిక పాఠశాలకు తాళాలు వేశారు. ఈ విషయంపై సీఆర్‌పీ విజయనిర్మలను వివరణ కోరగా.. సీతరాంతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గురువారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అనుమతితో సెలవు పెట్టిందని, తాత్కాలికంగా ఈ ఒక్క రోజుకు మరో ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకు పంపకపోవడంతో పాఠశాలకు తాళం తీయలేదని తెలిపారు.

పూర్వ ప్రాథమిక విద్యతో ఉపయుక్తం

హుజూర్‌నగర్ : పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థులకు ఉపయుక్తమని ప్రియదర్శిని కాలేజీ చైర్మన్ పశ్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో హుజూర్‌నగర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీడీపీఓ హేమదేవి, ప్రిన్సిపాల్ రవీందర్, పూర్వ ప్రాథమిక విద్య మాస్టర్ ట్రైనర్స్ నాగరాణి, వసంతలక్ష్మి, సూపర్‌వైజర్లు నిర్మల, రమాదేవి, రాజ్యలక్ష్మి, యశోద, సునీత, ఉపేందర్, అమ్మ వైష్ణవియన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

మునగాల : ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు హెచ్చరించారు. గురువారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కాగా, మీసేవ బాండ్ పేపర్లు మీసేవ కేంద్రాల్లోనే కాకుండా ఇంటర్నెట్, సీఎస్సీ సెంటర్లలో కూడా అందుబాటులో ఉంటున్నాయని తనిఖీలు చేయాలని మీసేవ ఆపరేటర్లు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్‌ఐలు రామారావు, రాధారెడ్డి, మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



నూతన కమిటీ సభ్యులతో నాయకులు

కోదాడరూరల్ : మండలంలోని గణపవరంలో గల వరవర రంగనాయకస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఇర్ల లక్ష్మారెడ్డి, ధర్మకర్తలుగా కంపసాటి నాగేశ్వరరావు, లింగంపల్లి భిక్షం, కుక్కడపు గుర్వయ్య, బల్లూరి సైదులు, సాయిని సీతయ్య, ఉల్లి నాగలక్ష్మిలతో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, ఇర్ల నారపరెడ్డి, సింగారెడ్డి సుమన్‌రెడ్డి, జాబిశెట్టి నాగప్రసాద్, చిన్న కోటయ్య, జానీ తదితరులు ఉన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



కోదాడ కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

కోదాడరూరల్ : న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి అన్నారు. సిద్దిపేటలో న్యాయవాదిపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ పిలుపు మేరకు గురువారం కోదాడ కోర్టు ఆవరణలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కొత్తచట్టాలు అమలులోకి వచ్చిన నాటి నుంచి న్యాయవాదులపై వరుసగా మూడుసార్లు దాడులు జరిగాయని అన్నారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, న్యాయవాదులు కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, దొడ్డా శ్రీధర్, నాగుల్ పాషా, నవీన్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, రాజారాం, రంజాన్‌భాషా, శరత్ బాబు తదితరులు ఉన్నారు.

విధుల బహిష్కరణ

హుజూర్‌నగర్ : సిద్దిపేట బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు, న్యాయవాది ఎం.రవికుమార్ పట్ల సిద్దిపేట టూ టౌన్ ఏఎస్ఐ, సీఐ దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణంలో న్యాయవాదులు విధుల బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, వీజీకే మూర్తి, యాదగిరి, కె.సైదులు, నారాయణరెడ్డి, నగేశ్ రాథోడ్ లతీఫ్, అంజయ్య, రమణరెడ్డి, పి.శ్రీనివాస్ రావు, బి.సురేష్, కె.సురేష్, శంకర్, శ్రీను, నాగేందర్, వెంకటేష్, యాదగిరి, సైదా హుస్సేన్, వీరు, గోపినాథ్, పి.వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, ప్రశాంత్, మహేష్, నాగేశ్వరరావు, వెంకయ్య, అడవి రాముడు, భాష, మోహన్ పాల్గొన్నారు.

దుకాణాదారుల నిరసన



దుకాణాల వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న దుకాణాదారులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పీర్ల చావిడి సెంటర్‌లో జీవనోపాధి కోసం తాము ఏర్పాటు చేసుకున్న దుకాణాలను మున్సిపల్ అధికారులు అర్ధాంతరంగా తొలగించడానికి రావడాన్ని నిరసిస్తూ గురువారం బాధితులు దుకాణాల వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో గదులు నిర్మించుకున్న కొందరు ఆ స్థలం వద్ద దుకాణాలు ఏర్పాటు చేసుకున్న తమను తొలగించాలని చూస్తున్నారని తెలిపారు. బాధితులు దుకాణాల వద్ద నిరసనకు దిగడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని శాంతింపజేసి ఆందోళనకారులను పంపించి వేశారు.

తల్లికి బదులు విధులకు కూతురు !

● నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు



చెన్నారిగూడెం పల్లె దవాఖానాలో విధులు నిర్వహిస్తున్న ఓ ఆశా వర్కర్ కూతురు

చిలుకూరు : తల్లి విధులను నిబంధనలు ఉల్లంఘించి కూతురు నిర్వహిస్తున్న సంఘటన గురువారం చిలుకూరు మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో గల పల్లె దవాఖానలో వెలుగులోకి వచ్చింది. వివరాలు.. చెన్నారిగూడెం దవాఖానాలో డాక్టర్‌తో పాటు ఇద్దరు ఏఎన్ఎంలు, ఇద్దరు ఆశా వర్కర్లు ఉన్నారు. దవఖానాకు సిబ్బంది సక్రమంగా రావడం లేదని విమర్శలు వినడుతున్నాయి. ఇదిలా ఉండగా ఈ వైద్యశాలలో పనిచేస్తున్న ఒక ఆశా వర్కర్‌కు బదులు ఆమె కుమార్తె విధులకు హాజరవుతుందని గ్రామస్తులు అంటున్నారు. వైద్యం నిమిత్తం దవాఖానాకు వచ్చే రోగులకు ఆమె మందులు ఇస్తుందని, రికార్డులు కూడా ఆమె రాస్తుందని చెబుతున్నారు. ఈ విషయం తెలిసినా ఉన్నతాధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దు



దుకాణాలను తనిఖీ చేస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కోదాడ సబ్ డివిజన్ ఎస్ఐ నరేష్

నేరేడుచర్ల : బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని, పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ ముస్కాన్ కోదాడ సబ్ డివిజన్ ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని పలు దుకాణాలు, మెకానిక్ షెడ్లు, ఇటుక బట్టీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరేడుచర్ల పట్టణంలో ముగ్గురు బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు. రాజు సిమెంటు, ఐరన్ దుకాణంలో 13 సంవత్సరాల బాలుడు పని చేస్తున్నట్లు గుర్తించామన్నారు. దుకాణాదారుడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కేతన్ ఆటో ఎలక్ట్రికల్ బ్యాటరీ వర్క్ దుకాణంలో 17 ఏళ్ల బాలుడు, మెకానిక్ హెడ్‌లో ట్రాక్టర్ నడుపుతున్న 17 ఏళ్ల బాలుడిని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఆయా దుకాణాలు, హెడ్‌ల యాజమాన్యాలు, చిన్నారుల తల్లిదండ్రులను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ సమితి జిల్లా అధికారి ఎదుట హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ అజయ్, కానిస్టేబుళ్లు వెంకన్న, సైదులు, పద్మ తదితరులు ఉన్నారు.

ఎలమంచమ్మకు నివాళి

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామ సీపీఎం సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు గడ్డం ఎలమంచమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆమె చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, సోమయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

మఠంపల్లి : మహిళల రక్షణకు రూపొందించబడిన గృహహింస చట్టాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం మఠంపల్లి మండలంలోని చౌటపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలను చిన్నచూపు చూడటం, వివక్షకు గురిచేయడం బాధాకరమన్నారు. మహిళలను వేధించే వ్యక్తులపై కఠిన చర్యలుంటాయన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులుగౌడ్, నాగేష్‌రాథోడ్, సైదాహుస్సేన్, తహసీల్దార్ మంగా, సీఐ గజ్జె చరమంద రాజు, తదితరులు వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, శంకర్‌నాయక్, సురేష్‌నాయక్, రామలక్ష్మారెడ్డి, మోహన్, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, కొండేటి రామిరెడ్డి, మోడె లింగయ్య యాదవ్, హుస్సేన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామస్తులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామ పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 14 ఏళ్లు విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వై.విక్రమ్‌రెడ్డి, వై.సుభాష్‌చంద్రబోస్, ఎస్.రాములును గురువారం మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గన్నా భవానీల ఆధ్వర్యంలో గ్రామస్తులు సత్కరించారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్లు దొంతగాని సుధాకర్, చిర్రా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస విజయ్‌కుమార్, మండవ చంద్రయ్య, గ్రామపెద్దలు మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీను, పనస వీరయ్య, దొంతగాని రవిబాబు, వీరభద్రం, మోహన్‌రావు, పెద్ద శ్రీను, శ్రీను, హెచ్ఎం ఎడవల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సీతానాగలక్ష్మి, రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అమ్మితే చర్యలు

కోదాడ : కోదాడ రెవెన్యూ డివిజన్‌లో పీడీఎస్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణలు హెచ్చరించారు. గురువారం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన రేషన్ డీలర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల కోదాడ ప్రాంతంలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ పట్టుబడ్డారని, దీంట్లో కొంత మంది డీలర్లు భాగస్వాములుగా ఉన్నట్లు తెలుస్తుందని తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యం అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. గోదాముల నుంచి ప్రజలకు బియ్యం చేరే వరకు ఎక్కడ అవకతవకలు జరిగినా చర్యలుంటాయని, గ్రామాల్లో తిరిగి రేషన్ బియ్యం సేకరిస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేకపోతే డీలర్‌షిప్ రద్దు చేస్తామని తెలిపారు.

గాయం నర్సింహారెడ్డికి ఘన నివాళి



నర్సింహారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



నర్సింహారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సాయి సమాజం సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో గురువారం తొలితరం న్యాయవాది గాయం నర్సింహారెడ్డి చిత్రపటానికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, నట్టే సత్యనారాయణ, నగేష్ రాథోడ్ చనగాని యాదగిరి, బాణావత్ సురేష్, కొట్టు సురేష్, అంజయ్య, వెంకటరెడ్డి, ఉదారి యాదగిరి, నవీన్‌యాదవ్, వెంకయ్య, మహేష్‌నాయక్, మోహన్, సురేందర్ పాల్గొన్నారు.

శ్రీ షిరిడీ సాయిసమాజం ఆధ్వర్యంలో..

న్యాయవాది, శ్రీ షిరిడీ సాయిసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు గాయం నరసింహారెడ్డి చిత్రపటానికి శ్రీ షిరిడీ సాయి సమాజం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయి సమాజం అధ్యక్షుడు తిప్పరమళ్ల అంజయ్య, ఆకుల రాము, తొడుపునూరి శేఖర్, కొత్త శ్రీనివాసు, స్వామి, వెంకటేశ్వర్లు, రమ, రామ్మోహనరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో సన్మానం



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మీనర్సింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డిలను గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ చాంబర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముత్యాల భాస్కర్, తిప్పన రామ్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, మంగమ్మ పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

నడిగూడెం : వన మహోత్సవంలో భాగంగా గురువారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, నిత్యహోమం, మూల విరాట్ స్వామికి పంచామృతాభిషేకం జరిపించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. కల్యాణవేడుకలో భాగంగా విష్వక్సేనారాధన, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో పూర్తిగావించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

చిన్న కుటుంబంతో లాభాలు



చిలుకూరులో ర్యాలీ తీస్తున్న డాక్టర్లు, సిబ్బంది

చిలుకూరు : చిన్న కుటుంబంతోనే అనేక లాభాలు ఉంటాయని చిలుకూరు పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరులో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుశీల, ప్రియాంక, సీహెచ్ఓ వినోద్, సూపర్‌వైజర్ సావిత్రి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడుచర్ల : రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం మార్కెట్ ఆవరణలో రైతు విశ్రాంతి భవనంతో పాటు గోదాంల పునర్నిర్మాణం, మార్కెట్ యార్డులలో తాగునీటి వసతి, చిల్లేపల్లి చెక్ పోస్టు వద్ద గది నిర్మాణంపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు కొడాలి పట్టయ్య, బాల్‌రెడ్డి, బాలసైదా, రాకేష్, శ్రీను, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ, సైదిరెడ్డి, సంజీవరెడ్డి, వినయ్‌కుమార్, సోమయ్య, మార్కెట్ కార్యదర్శి సన్నీ, సూపర్‌వైజర్ అనిల్ ఉన్నారు.